




'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం

నెల్లూరు : జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలకు నిర్ధేశించిన గడువులోపు పరిశీలించి పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జెడ్‌పి సిఇఒ చిరంజీవిలతో కలిసి పాల్గొని, ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు స్పందన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దష్టి సారించాలన్నారు. డిపిఒ సుస్మిత, హౌసింగ్, మెప్మా పిడిలు నాగరాజు, రవీంద్ర, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవాని, డిటిడబ్ల్యుఒ పరిమళ, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

మున్సిపల్ కార్మికుల సమ్మెపై కవ్వింపు చర్యలు సరికాదు

మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ - 7వ రోజుకు చేరిన సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు : వైసిపి ప్రభుత్వం తమకు చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 7వ రోజుకు చేరింది. నగరంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల అధికారులు కక్ష సాధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆ చర్యలను నిరసిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. నగరంలోని స్వతంత్ర పార్కు నుంచి మున్సిపల్ కార్మికులు ర్యాలీగా గాంధీబొమ్మ సెంటర్ వద్దకు చేరుకున్నారు. కార్మికులను విధుల్లో నుంచి తొలగిస్తామని నగర కమిషనర్ జారీ చేసిన నోటీసులు ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను చర్యలకు ఆహ్వానించి పరి ష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా కవ్వింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ చర్యల్లో భాగంగా కార్మికులను నోటీసులు కాకుండా బెదిరింపు చర్యలకు పాల్పడి సమ్మెను అణిచివేయాలని భావించడం సిగ్గుమాలిన చర్య అని అభి వర్ణించారు. సమ్మెకు జనసేన నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసిపి మొండి వైఖరి విడనాడాలని, ఇచ్చిన మాట అమలు చేయాలని, మున్సిపల్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, జనసేన నాయకులు గునుకుల కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం అశోక్,ఆర్ ఎం సునీల్, నాయకులు మూని మోహన్ బాబు, కృష్ణ బాలు శ్రీనివాసులు, మరియమ్మ వెంకయ్య, జయ కుమార్,నాగేశ్వరరావు, మనోజ్,భాగ్యమ్మ కొండమ్మ, కామక్షమ్మ, సలోమి పాల్గొన్నారు.


నెల్లూరులో నిరసనలు చేస్తున్న నాయకులు, కార్మికులు

పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

పట్టుదల,దీక్షతో ప్రతి క్షణం తనను తాను యుద్ధ వీరుడిగా మలుచుకుని పుస్తక రచనలు బౌద్ధ తాత్విక ధోరణితో సమాజం చైతన్యం సామాజిక అస్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా బౌద్ధ తాత్విక రచయిత బొర్రా గోవర్ధన్ రచనలు సాగిస్తున్నారు. ఆయన రచించిన చితాగ్ని పుస్తకం కందుకూరు బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు సామాజిక న్యాయ ఆలోచనతో బొర్రా గోవర్ధన్ రచించిన 110 పుస్తకం ఆవిష్కరణ చేయడం అభినందనీయం అని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక తాత్విక అంశాలు పై నిర్మోహమాటంగా తన భావాలు రచయిత వ్యక్తపరిచారు అని అభిప్రాయపడ్డారు. ధమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉపాసక గాంధీహరిప్రసాద్, శింగరాయకొండ బుద్ధ విహార అధ్యక్షుడు అల్లు వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పరాజు కిషోర్, సాహిత్య ప్రియులు కందగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె 13వ రోజు చేరింది. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, గతంలో ఎన్నికల ప్రచార సమయంలో చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట జగన్మోహన్‌రెడ్డి పోస్టు కార్డులో తమ సమస్యల రాసి తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్ పంపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర నాయకత్వాన్ని విద్యాశాఖ మంత్రివర్యులు చర్చలకు పిలిచి ఒక్కదాని కూడా స్పందించకపోవడం దారుణ మన్నారు. ప్రభుత్వం కావాలని మా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మేము అడిగినటువంటి డిమాండ్లలో ఏ ఒక్కటి కూడా సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. న్యాయమైన తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కూడా సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. నూతన సంవత్సరం రోజు అయిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి వారి కుటుంబాలతో సంతోషంగా గడపకుండా నిరవధిక సమ్మె శిబిరంలో కూర్చునే దుస్థితి కల్పించారన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.


సిఎంకు గ్రీటింగ్స్ పంపుతున్న ఉద్యోగులు

ఐక్య పోరాటాలతో విజయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయడం వల్లనే ఎన్నో విజయాలు సాధించగలుగుతారని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండలం లోని నరుకూరులో కేక్ కట్ చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశు రామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నరుకూరు గ్రామ ప్రజలకు కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు, రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజా మాట్లాడుతూ ఎన్నో ప్రజా ఉద్యమాలను స్మరించుకునేలా ఎంతో మంది శ్రామికులు పోరాటాలు చేసి, రక్తాలను చిందించి కార్మిక హక్కులు సాధించుకున్నారు. వీటిలో ముఖ్యమైనది ఎనిమిది గంటల పని అని రాజా తెలిపారు. ఒకప్పుడు కార్మికులు వెట్టిచాకిరి చేసేవారన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు చేయడం వలనే ఈరోజు ప్రతి వేతన జీవి 8 గంటల పనిచేసి, మిగతా సమయం విశ్రాంతి పొందుతున్నాడని రాజా చెప్పారు. ఇది కేవలం కార్మికులు సాధించిన విజయం అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఐక్యమత్యంతో మెలగాలని రాజా సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిపి ఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యద ర్శులు అన్నం పుట్టయ్య, మారుబోయిన వెంకట శేషయ్య, తాతా వెంకటేశ్వర్లు, బాబు, ఆర్టీసీ మండల కార్యదర్శి రామా ఐత్తిన మణి, శ్రీని వాసులు, ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి ఏ. గోపి, ఉపాధ్యక్షులు వెంకట శేషయ్య ట్రెజరర్ శివ, కమిటీ సభ్యులు మనోహర్, భాస్కర్, గణే ష్, భాష, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజాశక్తి దినపత్రిక 2024వ సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ డైరీని ఆవిష్కరించారు. కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ తన క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎస్‌పి డాక్టర్ కె. తిరుమలేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజాశక్తి ఆఫీస్ క్యాలె ండర్‌ను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రచురించిన డైరీ , క్యాలెండర్‌లో పొందుపరిచిన అంశాలు ప్రజలకు ఉపయో గకరంగా ఉన్నాయ న్నారు. ప్రజాశక్తి దిన పత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని, ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కె కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌ఛార్జి యువి రమణయ్య, స్టాఫ్ రిపోర్టర్ పి బాలకృష్ణ, సిబ్బంది మహేశ్, భువన, కె చిన్న, ప్రజాశక్తి విలేకర్లు మల్లికార్జున్‌రావు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి డైరీని ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్

డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు : నగరవాసి, ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేతుల మీదుగా డివైఎఫ్ఐ 2024 క్యాలండర్ ఆవిష్కరించారు. సోమవారం ఈ కార్యక్రమం బాలాజీనగర్‌లోని రామ చంద్రారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీతో తమ కుటుంబానికి సన్నిహితమైన సంబంధాలున్నాయన్నారు. తన తండ్రి అభ్యదయ భావాలు కలిగివ్యక్తి అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ కార్మిక, కర్షక, నిరుపేద వర్గాలకు చెందిన వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించారన్నారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు మాట్లాడుతూ అందరికీ విద్య అందరి ఉపాధి కోసం పోరాడుతూనే నేడు యువత చెడు మార్గాల వైపు డ్రగ్స్, ఇతర వ్యసనాల వైపు వెళ్ళకుండా యువతను చైతన్యం పరచడంలో కీలక భూమికను పోషి స్తుందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ రమణ రూరల్‌అధ్యక్ష కార్యదర్శులు వంకదారి శ్రీనివాసులు కోటేశ్వరరావు నాయకులు జగదీష్ ,శేఖర్ ,బాలు, గణేష్ ,సుబ్బ రాయుడు, ఎస్ఎఫ్ఐ నేతలు నరేంద్ర ఐద్వా నాయకులు మస్తాన్ బి పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కొరియోగ్రాఫర్ జానీమాస్టర్, డివైఎఫ్ఐ నాయకులు

ఉలవపాడు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బహుజన టీచర్స్ అసోసియేషన్(బిటిఎ) క్యాలెండర్ ను ఎంపిడిఒ ఎన్.విజయ 2024 బికె డైరీ ని, ఎంఆర్‌ఓ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, పి.వి రమణయ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బిటిఎ రాష్ట్ర కార్యదర్శి ఎద్దు బ్రహ్మయ్య, రాష్ట్ర కౌన్సిలర్ మేడికొండ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి ఎద్దు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు పున్నేపల్లి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి దన్యాసి మురళీ మోహన్ ఉన్నారు.

ఆదాని కష్ణపట్నం పోర్టులో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

ప్రజాశక్తి - ముత్తుకూరు : అదాని కష్ణపట్నం పోర్టులో సోమవారం అడ్మిన్ బిల్డింగ్ లో డిజిటల్ లైబ్రరీ ,వెస్ట్ గేట్ వద్ద డిజిటల్ పేమెంట్ యంత్రాలను డ్రైవర్లకు భద్రత సేఫ్టీ పై అవగా కార్యాలయాలను అదాని కష్ణపట్నం పోర్టు సీఈఓ జి జె రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని కష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులందరూ అవసరమైన సమాచార సేకరణ తో పాటు విజ్ఞానాన్ని పెంపొం దించుకొనేందుకు ఈ డిజిటల్ లైబ్రరీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.కష్ణపట్నం పోర్టు సౌత్ పోర్టు వద్ద బ్రిడ్జిని సీఈఓ ప్రారంభించారు. కష్ణపట్నం పోర్టు వెస్ట్ గేట్ వద్ద వాహనాల రాకపోకలకు సంబంధించి క్యాష్ లెస్ పేమెంట్ డిజిటల్ పేమెంట్ చేసే విధంగా యూపీఐ మిషన్స్ ను సీఈవో జీజరావు ప్రారంభించారు. వెస్ట్ గెట్ వద్ద ట్రక్కు డ్రైవర్లకు రోడ్డు భద్రత,సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించేందుకు కార్యాలయాన్ని సీఈఓ ప్రారంభించారు. కార్యాలయం వద్ద మొక్కలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ భద్రతకు ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. సి ఓ ఓ సంజయ్ కొత్త ,రాజన్ బాబు,అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ కార్పొరేట్ అఫైర్స్ హెడ్ వేణుగోపాల్ ,ఫైనాన్స్ హెడ్ గుడివాడ శ్రీకాంత్, మత్యుంజయ్ రామ్, ఐటి హెడ్ జయలాల్ ,సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, వివిధ విభాగాలు హెచ్ఒడిలు ఉన్నారు



కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె


నెల్లూరులో...

ప్రజాశక్తి -నెల్లూరు : గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని అంగన్ వాడీలకు ఆర్భాటంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆ తర్వాత వాటిని విస్మరించారని సిఐటియు నాయకులు జి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహెనాబేగం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 21వ రోజుకు చేరింది. నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు వినూత్న రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రజానాట్యమండలి కళాకారులు అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమ్మెపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి ప్రజాపాలన చేతకాకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారిందన్నారు. సలహాదారుల మాటలు పక్కన పెట్టి ముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకొని అంగన్వాడీల సమస్యను వెంటనే పరిష్క రించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు కొండా ప్రసాద్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, రజనీ, నాగభూషణమ్మ, రత్నమ్మ, మల్లెమ్మ, ప్రజా నాట్యమండలి నాయకులు పి.సూర్యనారాయణ, వేణు, గోపి, శంకరయ్య, శ్రీకాంత్ ఉన్నారు.

కందుకూరు : కందుకూరు అర్బన్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీల నిరసన కొన సాగింది. ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి అశోక్ , జిల్లా నాయకులు మేకల మోహన్ రావు, పిన్ని కష్ణయ్య సమ్మెకు సంఘీభావం తెలిపారు. న్యాయబద్ధమైన అంగన్ వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సమ్మె నిర్వహణ కోసం రూ. 5 వేలు నిధిని ప్రాజెక్టు నాయకులకు అందజేశారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు గారు జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు,ముప్పరాజు కోటేశ్వరావు, మురళి మాట్లాడారు. కష్ణారెడ్డి అంగన్వాడీలకు సమ్మె నిధిని ఇచ్చారు. ఐద్వా జిల్లా నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా ,ఎం పద్మ, ఎస్ కే మల్లికా, ఎస్కే అస్మ ,పర్వీన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. సిఐటియు ఎస్ఎ గౌస్, జివిబి కుమార్ పాల్గొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా మాధవి ,రాధా, శశికళ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కోలాటాన్ని ప్రదర్శించారు. అంగన్ వాడీలకు మద్దతు తెలియజేసిన ప్రజా సంఘాల నాయ కులకు కందుకూరు ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి, రహమతున్నీసా, ప్రభావతి సరస్వతి, అనురాధ ధన్యవాదాలు తెలిపారు.


కందుకూరులో...

ఉలవపాడు : ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ఆందోళన 21వ రోజుకు చేరింది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు నేతృత్వం వహించాయి. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరులో ఆందోళనకారులపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. సిఐటియు గుడ్లూరు మండల అధ్యక్షురాలు ఎస్.కే పద్మజ, సెక్టార్ లీడర్ ఎం పద్మ,కత్తి. బుజ్జమ్మ, జ్యోతి, సుస్మిత, దార్ల వెంకటరమణమ్మ, కుమారి, బండి శేషమ్మ ఉన్నారు.


ఉలవపాడులో..



'చందన సిఎంఆర్' కారు విజేత పూర్ణ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

న్యూ ఇయర్, సంక్రాంతి పండుగ సంబరాలల్లో చందన సిఎంఆర్ తీసిన డ్రాలో కార్ విజేతగా పూర్ణ (ఇనమడుగు) నిలిచారు. టిడిపి పొలిట్‌బ్యూరో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజేతకు కారును అందజేశారు. వీక్లీ డ్రా తీశారు. టీవీఎస్ మోటార్ బైక్ విజేతగా నిలిచిన వింజమూరుకు చెందిన మంజుకు (కూపర్ నెంబర్ 52463) అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్ధాలుగా చందన సిఎంఆర్ సంస్థలకు నెల్లూరు ప్రజలతో అనుబంధం ఉందన్నారు. అత్యంత తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలు బంగారు ఆభరణాలను ఇవ్వడ మే కాకుండా అత్యంత ఖరీదైన కార్లు మోటార్ బైక్స్ గహపకరణాలను వినియోగదారులకు పండుగ సందర్భంగా ఇవ్వడం సంతోషకరమన్నారు. గతవారం డైలీ డ్రా విజేతలు తీసి 35 మందికి గ్రైండర్స్, మిక్సీలు, కుక్కర్లో ,కడాయి, ఇండక్షన్ స్టవ్లు , అందజేశారు. కార్యక్రమంలో సిఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఎంత కొనుగోలు చేస్తే అంత విలువైన కూపన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మోపూరు పెంచలయ్య బొమ్మి సురేంద్ర శైలేష్ మేనేజర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర శుభాకాంక్షలు


కందుకూరులోని ఇంటూరి కార్యాలయంలో..

ప్రజాశక్తి-కందుకూరు : నూతన సంవత్సర వేడుకలు టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలియజేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్యూకట్టారు. కందుకూరు పట్టణంతో పాటు కందుకూరు రూరల్ మండలం, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల నుంచి మహిళలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రియతమ నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత భారీ కేక్‌ను స్వర్ణ స్వయంకషి దివ్యాంగ పాఠశాలకు చెందిన విద్యార్థులతో ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేయించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్, డైరీని ఉపాధ్యాయుల సమక్షంలో, ఇంటూరి నాగేశ్వరరావు వేదికపై ఆవిష్కరించారు. వికలాంగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయం ఆవరణలో, ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలోనూ వేడుకలు నిర్వహించారు. తొలుత ఉదయాన్నే పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఇంటికి నాగేశ్వరరావు వెళ్ళి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకురాలు కె కుసుమకుమారి, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య, వేముల గోపాలరావు, మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదెళ్ల వెంకట రమణయ్య, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర ఉన్నారు.


కంచర్ల రామయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

రామయ్యకి శుభాకాక్షలు

కందుకూరు పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత కంచర్ల రామయ్య కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పట్టణ ప్రముఖుల తో పాటు వివిధ పార్టీల నాయకులు ,కార్యకర్తలు ప్రకాశం కాలేఝి సిబ్బంది రావడంతో కోలాహలంగా కనిపించింది. రామయ్య ఇంటి వద్ద. కాలేజీ వద్ద శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారితో వాతావరణం కిటకిటలాడుతూ కనిపించింది. బొకేలు ఇవ్వడంతో పాటు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేయటం కనిపించింది. సిపిఎం ,ప్రజాశక్తి బందాలు కూడా రామయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపాయి.


చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ సభ్యులు

చంద్రబాబుకు నాయుడుకు 'కంచర్ల' శుభాకాంక్షలు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని హైదరాబాద్‌లోని ఆయన నివా సంలో ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, చంద్రబాబు నాయుడు ఆశీస్సులు తీసుకున్నారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడుకు లక్ష ఓట్ల మెజార్టీ తెప్పించడమే తన లక్ష్యం అన్నారు. గత మూడు రోజులుగా కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు పర్యటన పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని నింపిందన్నారు.

వలేటివారిపాలెం : స్థానిక వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రఫిక్ అహ్మద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి లకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ సలహాదారుడు ఇంటూరి హరిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 24వ డివిజన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 24వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి నీళ్ల సునీల్ యాదవ్, ఉడతా మురళి యాదవ్, ఇసనాక సురేంద్ర రెడ్డిల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం కేక్ కట్ చేశారు. ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ నాయకులు ఇసనాక ఆదిశేషారెడ్డి, కత్తి వినోద్, చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అరవ గోపి, గంప్పా సునీల్, కాటూరు శ్రీధర్ రెడ్డి ఉన్నారు.


ఎంపిపి కృష్ణయ్యకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిడిఒ ఎపిఒ సిబ్బంది


జడ్‌పిటిసి డాక్టర్ నళినిపద్మకి శుభాకాంక్షలు చెబుతున్న దృశ్యం

ప్రజాశక్తి - లింగసముద్రం : నూతస సంవత్సరం వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత భారీ ఏర్పాట్లు చేసి కేక్ కట్ చేశారు. లింగసముద్రం కోటయ్య సమాధి సెంటర్‌లో యువత ఏర్పాటు చేసిన కేక్‌ను ఎస్ఐ బాజీబాబు కట్ చేశారు. సోమవారం మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య,జడ్‌పిటిసి డాక్టర్ చెన్ను నళినిపద్మ, డాక్టర్ చెన్ను ప్రసాద్‌లను ఎంపిడిఓ యు.శేషుబాబ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపిడిఓను జడ్‌పిటిసి దంపతులను శాలువా కప్పి సన్మానించారు. తహశీల్దార్ కార్యలయంలో తహశీల్దార్ టి.ప్రసాద్‌కు కార్యలయ సిబ్బంది, విఆర్వోలు శుభాకాంక్షలు చెప్పారు.


వలేటివారిపాలెంలో..

గుడ్లూరు : గుడ్లూరు మండలంలో 2024 నూతన సంవత్సరం వేడుకలు సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తోటి అన్ని రాజకీయ పార్టీ కార్యకర్తలు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం వేడుకల్లో ఎంపిడిఒ రాజశేఖర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పొదలకూరు : పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె .లక్ష్మినారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలను సిబ్బంది తెలియజేసి, ఘనంగా సన్మానించారు. కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్‌డి నహిద్ ,కళాశాల సిబ్బంది ఉన్నారు.


పొదలకూరులో..


క్రీడలను ప్రారంభిస్తున్న బిఎంఆర్

బిఎంఆర్‌కు సన్మానం

ప్రజాశక్తి-అల్లూరు
మండల పరిధిలోని ఇసుకపల్లి స్వగ్రామానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావుకు సోమవారం అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు, శాలువాలు పూలదండలతో సన్మానించారు. అనతరం బీద మస్తాన్ రావు మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంలో కావలి నియోజకవర్గం ప్రజానీకానికి ప్రత్యేకంగా తన స్వగ్రామం ఇసుకపల్లి వాసులకు అల్లూరు మండల వాసులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవనం సాగించాలని చెప్పి ప్రతి ఒక్కరూ కూడా వాళ్ల కుటుంబ సమేతంగా సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా అల్లూరు మండలం ప్రజలందరికీ కూడా ఆట పోటీలు నిర్వహించాలని ప్రతి సంవత్సరం వాలీబాల్ పోటీలు వాల్ పేపర్ ముగ్గుల పోటీలు ఇతరత్రా గ్రామీణ క్రీడలను ప్రారంభించారు. సంక్రాంతి సందర్భంగా ఈ ఆట పోటీలు ముగిసిన తర్వాత బహుమతి ప్రదానం ఇస్తామన్నారు. భోగి పండుగ సందర్భంగా ఇసుకపల్లి గంగమ్మ శివాలయం దగ్గరలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో బీద రమేష్, ఎంసిని వైస్ చైర్మన్ ఉటు శ్రీకాంత్, ఎంపిపి దగ్గుంట శోభిత, దగ్గుంట వెంకయ్య, పంచాయతీ సర్పంచ్ రంజిత్ కుమార్, రమేష్ రెడ్డి, నార్త్ ఆములూరు సర్పంచ్ కరిముల్లా, షేక్ ఖాదర్, నాయకులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నాయకులు కేక్ కట్‌చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, పాకెట్ బుక్, ఆధ్యాపక దర్శినిలను ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎలిపి నారాయణ, వి.వి.సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మేదసాని సుబ్బారావు, జిల్లా కార్యదర్శులు రాపర్ల నాగార్జున, హజరత్, కరిముల్లా, చంద్రమౌళి, ఎలిపి రమణయ్య మనోహర్, గాంధీ, వెంకటసుబ్బయ్య, జి.వి.సత్యనారాయణ, వి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత మూడు రోజులుగా ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కళాశాలల క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఉత్సాహంగా సాగిన ఈ క్రికెట్ పోటీల్లో ఆత్మకూరు ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఉత్కంఠంగా సాగిన ఫైనల్ పోటీలో ఎఎస్ఆర్ కళాశాల జట్టు 12 ఓవర్లలో 8 వికెట్లు గానూ 116 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల జట్టు ఐదు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి రన్నర్స్‌గా నిలిచారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకుమార్, పిడి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు షీల్డ్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. విన్నర్లుగా నిలిచారు. ఎఎస్ఆర్ కళాశాల విద్యార్థులను కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, డైరెక్టర్ ప్రసాద్‌లు అభినందించారు.



క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ క్రికెట్ కావలి జోన్ పోటీలను సోమవారం వి.ఎస్.యు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ టోర్నమెంట్ వ్యవహారకులు డాక్టర్ ఆర్. మాల్యాద్రి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలపై విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి కాలేజీ గెలుపొందింది. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేవూరు మణికంఠ, పిజికల్ డైరెక్టర్ భాస్కరరావు, లక్ష్మినారాయణ, ఏడుకొండలు, రమణయ్య, శ్రీకాంత్, మ్యాచ్ నిర్వాహకులు వ్యవహరించారు. రేపు జరగబోవు ఫైనల్ జవహర్ భారతి కళాశాల జట్టు, విక్రమ సింహపురి యూనివర్సిటీ జట్టు తలపడతాయని తెలిపారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

- గొబ్బెమ్మలాడి నిరసన తెలిపిన అంగన్‌వాడీలు - ఎపిటిఎఫ్, బిటిఎ మద్దతు


గొబ్బెమ్మలాడుతూ నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం 21 రోజులైన సందర్భంగా అంగన్‌వాడీలు గొబ్బెమ్మలాడి రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ వద్ద అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న దీక్షలకు ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి జాలి కలగడం లేదని, తామేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని కనీస వేతనం ఇవ్వమని కోరుకుంటున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆస్తిని అంగన్‌వాడీలకు రాసి ఇవ్వమని కోరడం లేదన్నారు. ఆయన స్వయంగా ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరుతున్నారన్నారు. బాలింతలకు, గర్భిణులకు, చంటి పిల్లలకు ఎంతో సేవ చేస్తున్న అంగన్ వాడీ తల్లులను ఇలా రోడ్లలో నిలబెట్టడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలుకారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, ఎపిటిఎఫ్ మండల కార్యదర్శి మహబూబ్ బాషా, ఎపిటిఎఫ్ నాయకులు సంధాని, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరిఫ్, యూనియన్ నాయకులు సునీత, నూర్జహాన్, భాగ్యమ్మ, పద్మ, సుబ్బమ్మ ఉన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వారిలో సంతోషం కరువైందని సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చక వారితో సమ్మెబాట చేపట్టడం దురదృష్టకరమన్నారు. నెరవేర్చాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో సిఐటియు నాయకులను అరెస్టు చేయడం


ఉదయగిరిలో...

బాధాకరమని ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే అరెస్టులు చేయడం జగన్ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పార్లమెంటులో చర్చించి వారికి రూ.26 వేల వేతనం అమలు చేసి సుప్రీంకోర్టు జిఒ ప్రకారం గ్రాడ్యుటీని అందించాలన్నారు. అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగించాలన్నారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రమీల, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.


కోలాటమాడుతూ నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీలు కార్యకర్తలు, హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె 21 రోజులకు చేరింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలు కోలాటాలు వేసి ఉత్సాహాన్ని నింపి, చుట్టుపక్కల పోయి వచ్చే ప్రజలను ఆకర్షించాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, టి.మాల్యాద్రి, నరహరి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ పోరాటాలతో దిగిరాక తప్పదన్నారు. అంగన్‌వాడీల పోరాటం న్యాయబద్ధమైనదని, ప్రభుత్వం అబద్దాలతో నిర్బంధాలతో ముందుకు వస్తుందన్నారు. ప్రభుత్వం చేసే ప్రచారం ప్రజలు కార్మికులు నమ్మరని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో రఘురావమ్మ, సుభాషిణి, రజిత, ఎస్‌కె.ఆశ, కళావతి, వరలక్ష్మి అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.


ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 21వ రోజు సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్లు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్‌నుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల పట్ల సానుకూలత చూపించకపోతే ఉద్యమాన్ని తీవ్రరూపం దాలుస్తామన్నారు. అంగన్వాడీలను చిన్నచూపు చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అంగన్‌వాడీ కనీస డిమాండ్ లైన కనీస వేతనం రూ.26వేలు, గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనెఫిట్స్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా వంటి డిమాండ్లను నెరవేర్చకపోతే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మైపాటి కోటేశ్వరరావు, మాల్యాద్రి, అంగన్‌వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నాయకులు

అంగన్‌వాడీల సమ్మెకు ఎపిటిఎఫ్ మద్దతు...

ప్రజాశక్తి-వరికుంటపాడు : అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మెకు ఎపిటిఎఫ్ నాయకులు మద్దతుగా నిలిచారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపల సమ్మెలో పాల్గొన్న ఎపిటిఎఫ్ సామర్థ్యం మండల ప్రధాన కార్యదర్శి ఎం.జిలానిబాషా మాట్లాడుతూ 20 రోజుల నుండి ధర్నా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.మాల్యాద్రి, సభ్యులు ఎస్‌కె భాషా మొహుద్దిన్, ఏ.మాల్యాద్రి, పి.మాల్యాద్రి, ఎం.తిరుపతయ్య, పి.లాజర్, ఎల్.చలపతి, కే.మురళీకృష్ణ, వి.వెంకటేశ్వర్లు, కే.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసులు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిటిఎ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత 21 రోజుల నుండి అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె కొనసాగిస్తున్నా..కూడా ముఖ్యమంత్రికి అంగన్‌వాడీలపై కనికరం కలుగలేదని, ఇప్పటికైనా అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ రొట్టె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో అంగన్‌వాడీలు మద్దతుగా బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీలు వినూత్న రీతిలో నిరసనలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు చర్చలకు పిలిచి చర్చలు విఫలం కావడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు మనస్థాపానికి గురవుతున్నారని తెలిపారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ, సిఐటియు గౌరవాధ్యక్షులు సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గంటా లక్ష్మీపతి, బహుజన టీచర్స్ ఫెడరేషన్ అసోసియేషన్ అనంతసాగరం మండల అధ్యక్షులు బత్తల బాలయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షులు కే కొండయ్య, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం ప్రసాద్, కమిషనర్ల అసోసియేషన్ సభ్యులు పి.పెంచలయ్య, ఎం.శ్రీరాములు, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్లు, ఆత్మకూరు, సంగం, చేజర్ల, ఎఎస్‌పేట మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.


కళ్యాణ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లాస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మైపాడు గ్రామంలో బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా లేటి నరేష్, బచ్చల విజయ్ ఆధ్వర్యంలో డేవిస్‌పేట నుండి మైపాడు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారుల కరాటే ప్రదర్శనను కళ్యాణ్ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా కరాటే చిన్నారుల నడుమ దువ్వూరు కళ్యాణ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా బహుమతి సాధించిన విద్యార్థులకు మెడల్స్‌ను బహూకరించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చిన్న వయసు నుండే చిన్నారులు పలురకాల క్రీడలు అలవర్చుకోవాలన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో చిన్నారులు తమ ప్రతిభను కనబరచాలన్నారు. కరాటే మాస్టర్ శివకుమార్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో మైపాడు సర్పంచ్ సంఘం వెంకయ్య, ఎంపిటిసిలు గంపల సుబ్రహ్మణ్యం, కునింగారి రమణయ్య, మైపాడు యువత, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి-కోవూరు : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, ఈ దశలో విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మన్మోహన్‌రెడ్డి విజిత దంపతులు తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు 60 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అనంతరం పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్
మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు ముఖ్యంగా ముఖ్యమంత్రి ఇచ్చిన పర్మినెంట్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఒంటి కాలి పై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పి.పెంచలయ్య మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేసినందున గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మె చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ నిర్లక్ష్యమే సమ్మెకు కారణమన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని తెలిపారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుండా ఉంటే తగిన


ఒంటికాలితో నిరసన చేపడుతున్న మున్సిపల్ కార్మికులు

గుణపాఠం తప్పదని ఇప్పటికైనా వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తురక శీనయ్య, బి.మహేష్, ఎం.పొలయ్య, ఒంగోలు రమేష్, బి.మల్లికార్జున, కె.బాబు, రాంబాబు మహిళ నాయకులు రాజేశ్వరి, పి.అనిత, భాగ్యలక్ష్మి, అనురాధ, శైలమ్మ, నారాయణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

మన్నేటిపై కేసు దారుణం

ప్రజాశక్తి-ఉదయగిరి
మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిపై అట్రాసిటీ కేసు సబబు కాదని టిడిపి ఎస్‌సిసెల్ నాయకులు నల్లిపోగు రాజా, మానవ హక్కుల పరిరక్షణ రాష్ట్ర నాయకులు సత్తెనపల్లి శ్రీరాములు విమర్శించారు. సోమవారం స్థానిక చెంచురామయ్య నగర్‌లో ఉన్న చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎఎంసి చైర్మన్ మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డిపై పెట్టిన అట్రాసిటీ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొండాయపాలెం పంచాయతీలో దళితులను ఎంపిటిసిగా సర్పంచ్‌గా స్వయంగా గెలిపించుకున్నారని ఆ విషయం కూడా తెలియని ఎలీషా కుమార్ ఇక్కడ ఏదో అన్యాయం జరిగిపోతుందంటూ మాట్లాడటం సబబుకాదని హితవు పలికారు. ఇప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గురవయ్య టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్‌గా కొనసాగలేదా.. ఇప్పుడు హౌసింగ్ సిమెంట్ అక్రమంగా వాడుకుంటున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఉద్యోగం చేయలేదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. దళితులను పావులుగా వాడుకుంటూ అక్రమ కేసులు


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పెట్టించడం మానుకోవాలని, ఇది ఆరోగ్యకరమైన పరిణామం కాదన్నారు. ఒక జిల్లా నాయకుడి స్థాయిలో ఉన్న ఎలీషా కుమార్ ఉదయగిరి గురించి తెలిసి కూడా అలా మాట్లాడటం బాధాకరమన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ దాచిపెట్టిన అక్రమ సిమెంటు గురించి మాట్లాడితే తప్పు తెలుసుకొని దిద్దుకోకుండా మన్నేటి వెంకటరెడ్డిపై అట్రాసిటీ కేసుపెట్టటం ఏమిటని అన్నారు. మన్నేటిపై పెట్టిన కేసును భేషరత్తుగా ఉపసంహరించుకోవాలని వారు కోరారు. కులమతాలకతీతంగా సోదర భావంతో కలిసిమెలిసి ఉండే ఉదయగిరి ప్రాంతంలో నూతన సంస్కృతిని దిగుమతి చేసి ప్రజలను విడదీసే కుట్ర పన్నడం సరైన పద్ధతి కాదని, అధికార పార్టీ నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, గానుపెంట ఓబుల్‌రెడ్డి, నల్లిపోగు నరసింహ, అంబటి మస్తానయ్య, నారాయణరెడ్డి, రామోహన్ పాల్గొన్నారు.



ఫిషింగ్ హార్బర్‌లో కేంద్రమంత్రి సందర్శన

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో ఉన్న ఫిషింగ్ హార్బర్‌ను సోమవారం కేంద్ర మత్స్య పశువర్ధక పాడి పరిశ్రమల శాఖ మంత్రి పురుషోత్తం రూపాల సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జువ్వలదిన్నె సముద్ర తీర ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ల స్థితిగతులు, మత్స్యకారుల జీవన విధానం, మౌలిక సదుపాయాల కల్పనపై మత్స్యకారులను అడిగి తెలుసుకుందామని మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆయనకు రాజ్యసభ సభ్యుడు ఎంపి బీద మస్తాన్ రావు, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు, రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జెడి నాగేశ్వరరావు, మత్స్యకార నేతలు, ప్రముఖులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనానాయక్, పోలీసు ఉన్నతాధికారులు, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష-2పై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం, చెర్లోపాలెం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో మంగళవారం జగనన్న సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టడం జరిగిందని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఇఒపిఆర్‌డి పంచాయతీ కార్యదర్శితో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రజలు కూడా ఈ జగనన్న ఆరోగ్య సురక్షను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లకు ఏయే రూములు ఏర్పాటు చేయాలి రిజిస్ట్రేషన్ కౌంటర్ ఎక్కడ పెట్టాలి మందులు ఎక్కడ వంపిణీ చేయాలి అనే విషయమై పలు సూచనలు ఇచ్చారు.

పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలు


రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఘనంగా మండలంలోని పలువురు వైసిపి నాయకులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. సోమవారం దుత్తలూరు వైసిపి క్యాంప్ కార్యాలయంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఎంపిపి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే పద్మజా వినయ్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్, ఉప సర్పంచ్ మూర్తుజా హుస్సేన్, ఎపిఎంఆర్‌పిఎస్ నల్లిపోగు ప్రసాద్ పలువురు నాయకులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపిపి స్వగ్రామమైన కొత్తపల్లిలో నూతన సంవత్సర వేడుకలు ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు, పలువురు నాయకులు మేళతాలు డీజేలతో గ్రామంలో ఓ పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అక్కడ నుండి ర్యాలీగా మూలే పద్మజా వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని కలిసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర వేడుకలను కేక్‌ను కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని కార్యకర్తలు నాయకులు ఐక్యమత్యంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ కాంగ్రెస్ పార్టీని ఘన విజయం చేకూర్చి జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడాల్చి ఎస్దాని, ఎల్ అశోక్ కుమార్, ప్రకాష్, కిషోర్, కరుణ, ఉప్పుటూరి శ్రీను, రియాజ్, పెంచలయ్య, మట్ల రామయ్య, లక్ష్మయ్య, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వ్యవసాయ కళశాలలో ..

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళశాలలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళశాలలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు వేడుకలు అట్టహాసంగా మిఠాయిలు పంచుకుని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణ కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ అందజేశారు. అనంతరం అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అందరి జీవితాల్లో కొత్త ఉత్సాహం నింపాలని అందరూ అభివృద్ధిలోకి రావాలని విద్యార్థులు చదువులో ముందంజ వెయ్యాలని అందరూ కలిసికట్టుగా ఈ దేశ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, బోధనా సిబ్బంది, సహా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్, మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్స్‌ను పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య మాట్లాడుతూ ముందుగా టిడిపి, నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిఒక్క నాయకులు కార్యకర్తలు టిడిపి గెలుపు కోసం పనిచేయాలన్నారు. మండలంలో అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి రామారావుని గెలిపించాలన్నారు. ఆయనవెంట నందిపాటి ఆరోను చేవూరి సుకుమార్ ఉన్నారు.



ప్రజాశక్తి-ఆత్మ కూరు అర్బన్ : పట్టణంలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు అధికారులు ఎంఎల్ఎ మేకపాటిని ఆయన కార్యాలయంలో కలిసి బొకేలతో, శాలువాలతో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జి.వెంకట రమణమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, కామాక్షయ్య నాయుడు, పుచ్చలపల్లి రాధిక, తిరుపతమ్మ, రమాదేవి, సిఐ వేణు, ఎస్ఐలు ముత్యాలరావు, సాయి, సెబ్ సిఐ నయనతార, పలు మండలాల నాయకులు కార్యకర్తలు ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండల సిఐటియు నాయకులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ నివాసం వద్ద ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలు సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, మనోహర్, అజయ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతిని ఎంపీడీఓ శ్రీహరి, పంచాయతీ ఏఈ పరమేశ్వరలింగం, కార్యాలయ అధికారులు, సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి సీనియ అసిస్టెంట్ ముజీబ్, పంచాయతీ కార్యదర్శులు కష్ణమూర్తి, శివకుమార్, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, కరుణ, హేమలత, ప్రసాద్‌రావు, రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జగదీష్ ఉన్నారు.



విద్యార్థులకు ప్యాడ్‌లు అందజేస్తున్న జనసేన ప్రమీల

న్యూ ఇయర్ వేడుకలు : ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని ఎస్‌సి బాలుర వసతి గృహంలో నూతన సంవత్సరం సందర్భంగా జనసేన మండలాధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల విద్యార్థులతో కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలిగిరి జనసైనికుడు గురజాల వినయ్ కుమార్ అందజేసిన ప్యాడ్‌లను ఆమె విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మండలంలో జనసేన మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి తరపున పోటీ చేయనున్న ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిన్నా జనసేన, శ్యామ్, హరికృష్ణ, కళ్యాణ్, రమేష్ నిఖిల్ పాల్గొన్నారు.



మాజీ మంత్రి నారాయణకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:విద్యా విధాత వైద్య ప్రదాత, సుందర సింహపురి సష్టి కర్త మాజీ మంత్రి పొంగూరు నారాయణ సేవలు ఎనలేనివని రచయిత మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో మురళీమోహన్ రాజు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య కలిసి నారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భ ంగా నారాయణ కుటుంబ సభ్యులకు ప్రపంచ మనవాళికి శాంతి, ప్రేమ, భక్తి మార్గంలో నడిపించిన భగవాన్ సత్యసాయి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో నారాయణ సతీమణి, పొంగూరు రమాదేవి, కుమార్తెలు డాక్టర్ శరణి, డాక్టర్ సింధు తదితరులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న దృశ్యం

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-లింగసముద్రం :మండలంలోని విఆర్‌కోట గ్రామానికి చెందిన కామినేని మోహనరావు ఆదివారం గుండెపోటుతో చనిపోయారు.దీంతో కుటుంబ సభ్యులకు సోమవారం వైఎస్ఆర్ బీమా కింద 10వేలు నగదును సర్పంచ్ సవలం కొండమ్మ అందజేశారు. మిగిలిన నగదు త్వరలోనే వారి బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతాయని వెల్ఫేర్ అసిస్టెంట్ శివరామయ్య చెప్పారు. వైసిపి నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వంకాయలపాటి మాలకొండయ్య పాల్గొన్నారు.

కారును ఢీకొన్న బైక్

ప్రజాశక్తి-సంగం:కారును బైక్ ఢీకొన్న ఘటన సంగంలోని స్థానిక చెక్‌పోస్ట్ సెంటర్ కూడలి వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఆత్మకూరు వైపు వెళ్తున్న బైకు నెల్లూరు వైపు వెళ్తున్న కారును ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలవడంతో స్థానికులు వెంటనే 108 వాహనంలో బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

పలు ఆలయాలలో కిక్కిరిసిన భక్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్:నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. జెఆర్ పేటలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, అలగనాథ స్వామి ఆలయం, కన్యకా పరమేశ్వరీ, కోదండ రామస్వామి ఆలయంలో భక్తులు దర్శనం కోసం క్యూలైన్లో వేచి ఉండి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మూలవిరాట్‌కు స్వర్ణ చీరను అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు జనసేన మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: కాంట్రాక్ట్ బేస్‌పై పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టర్లు శాంతియుత నిరసనలు చేస్తుంటే నోటీసులు ఇవ్వడం సిగ్గో సిగ్గు... అంటూ సిఐటియు నిరసనలకు సోమవారం జనసేన పార్టీ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ హాజరై మద్దతు తెలిపారు..మున్సిపల్ కార్మికులు గత నెల 26వ తేదీ నుంచి జగన్ రెడ్డి మాటిచ్చినట్లుగా కాంట్రాక్టు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాల్సిందేనని ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్న సంగతి విదితమే... శాంతియుతం గా నిరసనలు చేస్తున్న ఉద్యోగులకు జగన్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నోటీసులను గాంధీ బొమ్మ వద్ద దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ తరపున గునుకుల కిషోర్ మాట్లాడుతూ. సన్నాసి ప్రభుత్వానికి సైకో జగన్ కి ప్రజలు సుభిక్షంగా ఉంటే నచ్చదు పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పనికిమాలిన ప్రభుత్వం అంద రికంటే ముందుగా తెల్లవారుజామున నిద్రలేచి మున్సిపల్ కార్మికులు పనిచేయకపోతే నగరం అంతా అపరిశుభ్రమైపోతుం దన్నారు.గత నెలలో కురిసిన వర్షంలో కూడా మోకాళ్ళ లోతు రోడ్ల పైనే ఉన్న మరుగును కాలువలు, డ్రెయిన్ క్లీన్ చేసి వ్యర్థాలను పూడిక తీయకపోతే నీరు రోడ్లపైనే నిలిచి ఉండే దన్నారు. వారి సేవలను విస్మరించడం సబబు కాదన్నారు. శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వీరికి నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య,చేతగాని ప్రభుత్వం వెంటనే దిగిపోవా లన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలం దరూ కూడా తరిమికొట్టా లన్నారు. ఎంతో కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్న వీరికి పనికి కనీస వేతనం ఇవ్వాలన్నారు. అదే విధంగా పర్మినెంట్ చేయాలంటూ వీరి నిరసనలకు మద్దతుగా జనసేన పార్టీ తరఫున నిలుస్తున్నామన్నారు.వేరి డిమాండ్లన్నిటిని కూడా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపించి రానున్న ప్రజా ప్రభుత్వంలో వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోవాల్సిందిగా మనవి చేస్తామని తెలిపారు.

ముస్లిములపై ప్రభుత్వం చులకన భావం

పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్



ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్

50,000 రూపాయలు మదరసా ఈ మునర్వా సంస్థకు రూ.50వేల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వానికి బాధ్యతను గుర్తు చేసిన ప్రముఖ పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాలుగు సంవత్సరాల నుంచి మదరసాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని నిలిపివేసి. .పలుమార్లు ప్రభుత్వ అధికారులకు గుర్తు చేసినా లెక్క చేయక మధురాసాల నిర్వీర్యానికి కారణమ వుతుందని.. .జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ద్వారా తెలుసుకొని నెల్లూరు రూరల్ లోని మధురసా ఈ మన్వర్ సంస్థకు తొలుతగా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మదరసాను య థావిధిగా కొనసాగించే ందుకు అవసరమైన చర్యలు తీసుకునేటట్లు ప్రముఖ పాన్ ఇండియా కొరియో గ్రాఫర్ జానీ బాయ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేను చేసిన ఆర్థిక సాయం పెద్దది కాకపోవచ్చు... ఈ విధంగానైనా ప్రభుత్వానికి మదరసాలను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ అనాథిగా మతాచారంగా భావిస్తున్న మదరసాలకు ప్రభుత్వం అందించాల్సిన నిధులను కేటాయించి ముస్లిముల మనోభావాలు దెబ్బతీయొద్దని గుర్తు చేస్తున్నాన న్నారు. అనాథిగా మతాచారాలకు పాటిస్తూ నడుపుతున్న మధురసాలను నిర్వీర్యం చేయడం తగదు... ఎవరి మతం వారికి గొప్ప ..గత ప్రభుత్వాలు ఎంతోకాలంగా మదరసాల కు ఆర్థిక సహాయం చేస్తున్నాయన్నారు. అనాథిగా, ముస్లింలు మదరసాల చదవడం గొప్పగా భావిస్తూ... కొంతమంది వాటిలోనే చదివిం చటం ఆచారంగా ఉంద న్నారు. వాటికి ప్రభుత్వ సహకారం దశాబ్దాలుగా నడుస్తుందన్నారు. ఈ50వేల రూపాయల సహాయం కేవలం నామ మాత్రమే కానీ ప్రభుత్వా నికి బాధ్యతను గుర్తు చేసేందుకే తనవంతుగా సహాయం చేయడం జరిగిందని చెప్పారు కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుదీర్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

గృహసారథులకు ఫైల్స్ అందజేత

ప్రజాశక్తి-ఆత్మ కూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో వైసిపి సచివాలయ కన్వీనర్, గృహసారథులకు వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం ఫైల్స్ పంపిణీ చేశారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ఫైళ్లను అందజేసినట్లు ఆమె తెలిపారు. గృహసారథులకు కేటాయించిన కుటుంబాల వివరాలు, ఓటర్ల వివరాలు అందులో పొందుపరి చేందుకు ఈ ఫైల్స్ ఉపయోగప డతాయని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గృహసార థులు సచివాలయం కన్వీనర్లు పనిచేయాలని కౌన్సిలర్ నౌషాద్ బేగం కోరారు. కార్యక్రమంలో బూత్ కమిటీ మేనేజర్ సయ్యద్ జమీర్ భాషా, వార్డ్ వైసిపి కార్యకర్తలు ఉన్నారు.

కుటుంబం ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం తుఫాన్ నగర్‌లో సోమవారం బిర్యానీలో పురుగుల మందు తిని కుటుంబ సమేతంగా ఆత్మహత్యాయత్నం చేసిన వైనం సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. స్థానిక వెంగళరావు నగరలోని ఎండ్లూరి భాస్కర్, అతని భార్య చిన్నమ్మ, 11 సంవత్సరాల కుమారుడు అవినాష్, 8 సంవత్సరాల కుమార్తె దీపికలు బిర్యానీలో గుళికలు కలుపుకొని తిని ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికుల సమాచారంతో ఏరియా వైద్యశాలకు 108లో సిబ్బంది తరలించారు. బాధితులకు ఏరియావైద్యశాలలో చికిత్స చేస్తున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అప్పులు తాళలేక ఆత్మహత్య కుప్రయత్నించినట్లు సమాచారం. పిల్లలు ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించారు. 2వ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు




మండల వ్యాప్తంగా గ్రామాలలో సోమవారం అర్ధరాత్రి నుండి యువకులునూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోటి అశలు కొంగత్త ఆశయాలతో మండల ప్రజలు నూతన ఏడాదికి ఘన స్వాగతం పలికారు. చిన్నా.. పెద్దా.. తేడా లేకుండా ప్రజలు సంబరాల్లో మునిగిపోయారు. 2023కు వీడ్కోలు పలికి 2024కు స్వాగతం చెప్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేకలు వేస్తూ కేకులు కట్ చేశారు. అర్ధరాత్రి నుంచి మహిళలు ఉత్సాహంగా ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహాశీల్దార్ కార్యాలయం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ నాగరాజు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ రవి నాయక్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ప్రజలు సిఐ రవి నాయక్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పిసి అల్లూరురాజు నివాసం వద్ద వేడుకలు

ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి.అల్లూరు రాజు ఇంట సోమవారం నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తె లి య ం జే సే ం ద ు క ు మండలంలోని వైసిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, యువత తరలివచ్చారు. భారీగా అల్లూరు రాజు ఇంటికి చేరుకున్న అభిమానులు శాలువాలతో ఆయన్ను ఘనంగా సత్కరించారు. తనకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసేందుకు విచ్చేసిన ప్రతీ ఒక్కరితో పిసి.అల్లూరు రాజు ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రోత్సాహం, సహకారంతో రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలుపుతా రన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రెటరీ పాలగిరి ముద్దుకృష్ణమురాజును, మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కనుమర్లపూడి పవన్‌కుమార్‌లను అభినందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య, మండల కోఆప్షన్ మెంబర్ పెద్దపులి ఖాదర్‌వలీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం



మాట్లాడుతున్న నాయకులు

బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

టైం టు హెల్ప్ ట్రస్ట్ వారి మిత్రబృందం, సౌజన్యంతో బోగోలు మండలం ముంగునూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ ఆదరణ కేంద్రంలోని అనాథలకు నూతన సంవత్సరం సందర్భంగా బిరియాని పాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ మిత్రులు, జాన్వేస్లీ, శేఖర్, మనోహర్, హరినాద్, రాజు, అశోక్, రాజేష్, జగదీశ్, వెంకీ సహకారంతో అనాథలకు తమవంతు సహాయం చేయాలని భావించి బిర్యాణీ ప్యాకెట్లు అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా, ఆదరణ కేంద్రం నిర్వాహకులు, డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, కట్టిపల్లి. భవాని మాట్లాడుతూ టైంటు హెల్ప్ అధ్యక్షులు రమేష్, వారిమిత్ర బృందం తమ ఆదరణ కేంద్రానికి వచ్చి అనాథలకు బిర్యాని ప్యాకెట్స్ అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కావలి స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, రత్నమ్మ ట్రస్ట్, ఎం.వి.ప్రసాద్ రావు, ప్రియదర్శిని, మహిళా మండలి ఖాదర్ బి, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్, దామా మధుసూదన్ రావు, టైమ్ టు హెల్ప్ ట్రస్ట్ రమేష్, గుడ్ మెన్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.